
తలమడుగు: ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు


ఉట్నూర్‌రూరల్: ఆలయం వద్ద బసవన్నలు


భీంపూర్: బసవన్నలను ఊరేగిస్తున్న గ్రామస్తులు

ఊరూరా 'పొలాల' సందడి

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం శ్రావణ బహుళ అమావాస్యను పురస్కరించుకొని పొలాల పండుగను ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లో బసవన్నలను అందంగా అలంకరించి హనుమాన్, పోచమ్మ ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాతలు ఎడ్లను ఇంటికి తీసుకెళ్లి నైవేద్యం సమర్పించారు. పశువులు ఆరోగ్యంగా ఉండాలని, పంటలు బాగా పండాలని మొక్కుకున్నారు. నేరడిగొండ మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం, చిన్న హనుమాన్ ఆలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బసవన్నలకు ప్రత్యేక పూజలు చేశారు.


ఆదిలాబాద్‌రూరల్: బసవన్నలకు నైవేద్యం తినిపిస్తున్న కుటుంబసభ్యులు


ఇచ్చోడ: దాబా(కె)లో..


తలమడుగు: తోరణం కొడుతున్న ప్రజలు


నేరడిగొండ: బసవన్నలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్


ఇంద్రవెల్లిలో హనుమన్ ఆలయం వద్ద..


బోథ్: శోభాయాత్ర చేస్తున్న రైతులు


సాత్నాల: ఆలయం వద్ద బసవన్నల సందడి


బజార్‌హత్నూర్‌లో..


తాంసి: కప్పర్లలో ఆలయానికి చేరుకున్న బసవన్నలు


బేల: పూజలు చేస్తున్న ప్రజలు


నార్నూర్: భీంపూర్‌లో పాల్గొన్న రాథోడ్ జనార్దన్

క్లుప్తంగా

దేశాభివృద్ధిలో గ్రామాల పాత్ర కీలకం


భూమిపూజ చేస్తున్న అడ్డి భోజారెడ్డి

భీంపూర్: దేశాభివృద్ధిలో గ్రామాల పాత్ర కీలకమని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గోన గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. గ్రామ పంచాయతీ నిర్మాణాలతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు రూపకల్పన జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కార్తీక్, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

ఇచ్చోడ: ఎస్సీ, ఎస్టీ మహిళా, చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించనున్నట్లు మండల వ్యవసాయాధికారి భగత్ రమేశ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదు ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతులకు 50 శాతం, పెద్దకారు రైతులకు 40 శాతం పనిముట్లు అందచేయనున్నట్లు పేర్కొన్నారు. బ్యాటరీ చేతి పంపులు, పవర్ ఆపరేటెడ్ చేతిపంపులు, రోటవేటర్స్, బ్రష్ కట్టర్, కల్టివేటర్, కేజీవీల్స్ కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

క్షుద్రపూజల కలకలం


రోడ్డుపై క్షుద్రపూజలు చేసిన దృశ్యం

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని దస్నాపూర్ కాలనీలో క్షుద్రపూజలు కలకలం రేపాయి. కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డుపై కుంకుమతో ఆకారం గీసి అందులో బొమ్మ పెట్టారు. తెల్లవారుజామున గమనించిన కాలనీవాసులు భయంభ్రాంతులకు గురయ్యారు. శుక్రవారం పొలాల అమావాస్య కావడంతో మరింత బయపడ్డారు. నిమ్మకాయలు, పసులు, దిష్టిబొమ్మ ఉండటంతో అటుగా వేళ్లే వారు భయందోళనలకు గురయ్యారు.

నీటిని నిల్వ ఉంచవద్దు


డ్రైడే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నార్నూర్: ఇంటి ఆవరణలో నీటిని నిల్వ ఉంచవద్దని సీహెచ్‌సీ వైద్యాధికారి జితేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముస్లింవాడలో వైద్య సిబ్బంది డ్రైడే నిర్వహించారు. వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నిల్వ నీటితో దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. రోగుల వివరాలను సేకరించి వైద్యం అందించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్ చౌహాన్, హెచ్ఈ తులసిదాస్ రాథోడ్, ఏఎస్ఎం శీల పాల్గొన్నారు.

14 ఇసుక ట్రాక్టర్లు సీజ్


సీజ్ చేసిన ట్రాక్టర్లతో అధికారులు

సాత్నాల: భోరజ్ మండలం తర్లం వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు 14 ట్రాక్టర్లను శుక్రవారం సీజ్ చేశారు. ట్రాక్టర్ యజమానులపై, డ్రైవర్లు, వీడీసీ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు తహసీల్దార్ రాథోడ్ రాజేశ్వరి తెలిపారు. ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఐ సాయినాథ్, ఎస్సై గౌతమ్ పవర్, మైనింగ్ అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి


పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలీం అహ్మద్

కైలాస్‌నగర్: జిల్లా మైనార్టీ సంక్షేమాధికారిగా బాధ్యతలు స్వీకరించిన షేక్ కలీం అహ్మద్ శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ రాజర్షి షాను మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పరిచయం చేసుకున్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఇంద్రవెల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఈశ్వర్‌నగర్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించారు. అనంతరం రూ. 97 వేలతో మంజూరు చేసిన గొర్రెల షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ రాథోడ్ రవీందర్, ఏఎంసీ చైర్మన్ ముఖడే ఉత్తం, కాంగ్రెస్ నాయకులు ఎండీ జహిర్, మసుద్, యాకుబ్‌బేగ్, కొరెంగా సుంకట్‌రావ్, రాథోడ్ సునీల్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత


ఆక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న సిబ్బంది

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణం శాంతినగర్‌లో మున్సిపల్ రోడ్డును ఆక్రమించి చేపట్టిన ప్రహారీని మున్సిపల్ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. బీఆర్ఎస్‌కు చెందిన ఓ నాయకుడు రోడ్డును అక్రమించి ప్రహారీ నిర్మించడంతో పాటు గేట్‌ను ఏర్పాటు చేశారు. దీనిపై కాలనీవాసులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. విలువైన స్థలం కావడం, మున్సిపల్ అధికారుల తీరుపై విమర్శలు రావడంతో మున్సిపల్ కమిషనర్ సీవీఎన్.రాజు, టీపీవో సుమలత అక్కడకు చేరుకుని జేసీబీతో కూల్చివేశారు.

పాత పనులే కొత్తగా ప్రారంభం

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: పనుల జాతరలో పాత పనులనే కాంగ్రెస్ నాయకులు కొత్తగా ప్రారంభిస్తున్నారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. పనుల జాతరలో భాగంగా నేరడిగొండ మండలంలోని ఇస్పూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఉమ్మడి వాంకిడి గ్రామపంచాయతీ పరిధిలో ఉండేదని, దీనిని కేసీఆర్ ప్రత్యేక గ్రామ పంచాయతీగా చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాథోడ్ సజన్, శివారెడ్డి, రమేశ్, నానక్ సింగ్, రాజు, సవాయిరాం, అనిల్ యాదవ్, రాథోడ్ సురేందర్, రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో వాటిని అందజేశారు. నేరడిగొండ మండలంలోని వాంకిడి గ్రామానికి చెందిన సాబ్లే దయానంద్‌కు రూ.11వేలు, సొనాల మండలంలోని పుల్సింగ్ నాయక్‌తండా గ్రామానికి చెందిన కచివార్ శశికళకు రూ.20,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.

'నష్టపోయిన రైతులను ఆదుకోవాలి'


పంటను పరిశీలిస్తున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌రూరల్: వరదలతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి, ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం మండలంలోని చాందా (టి) శివారు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ కోణంలో ఆలోచిస్తూ రైతు సంక్షేమాన్ని తప్పుదోవ పట్టించేందుకు యూరియా, రైతుబంధు, రైతు బీమాతో చెలగాటమాడుతున్నాయని ఆరోపించారు. ఎకరానికి రూ. 40 వేల నుంచి రూ. 50 వేల నష్టం వాటిల్లిందన్నారు. ఎకరానికి రూ. 25వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గండ్రత్ రమేశ్, సేవ్వా జగదీష్, పరమేశ్వర్, బట్టు సతీష్, రాజు, కనక రమణ, దేవిదాస్, వెంకటేశ్, కిరణ్, అఖిలేష్, దత్తు, నవీన్, మోతిరాం, తదితరులు పాల్గొన్నారు.

దుబార్‌పేట్‌లో వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఇచ్చోడ: మండలంలోని దుబార్‌పేట్‌లో శుక్రవారం ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌వో బ్రహ్మనందం రెడ్డి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్ఎస్ రాజు బాయి, హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాస్, సూభాష్, ఏఎన్ఎం సుధారాణి. వసంత పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో..

బోథ్: మండల కేంద్రంలోని సాంఘిక బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం వైద్యులు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఈ సందర్భంగా డ్రైడే నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రోడ్డు


వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు

భీంపూర్: మండలంలోని ప్రధాన రోడ్డు మార్గం నుంచి నిపాని గ్రామానికి వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షానికి కోతకు గురైంది. దీంతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. భారీ వర్షాలు కురిస్తే రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉందని వాపోతున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల మహిళా కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి 100 మీటర్ల పరుగు పందెంలో రేణుక, సావిత్రిబాయి, మాధవి, లాంగ్ జంప్‌లో అశ్విని, మాధవి, షాట్‌పుట్‌లో లక్ష్మీ, సొనాలి విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బానోత్ హరిత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

నాసిరకంగా రోడ్డు నిర్మాణం

- పనులు పూర్తికాక ముందే గుంతలు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు


గుంతలు పడిన రోడ్డు

సాత్నాల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్ల నిర్మాణం కోసం కోట్లాది రూపాయలు నిధులు కేటాయిస్తున్నా.. అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో మూడు రోజులకే గుంతలు పడుతున్నాయి. నిర్మాణ పనులు మొదలైన కొద్ది రోజుల్లోనే రోడ్డు పగుళ్ల తేలడంతో ప్రజలు కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రెండు దశలు పూర్తయ్యాయి.

- భోరజ్ మండల కేంద్రం నుంచి బేల మండలం ఉపాసనల వరకు 33 కిలోమీటర్ల విస్తరించిన ఆర్ అండ్‌బీ నాలుగు సంవత్సరాల కిందటే నేషనల్ హైవేగా మార్చారు. మహారాష్ట్రలోని చంద్రపూర్, ఆదిలాబాద్ జిల్లాలోని బేలా, భీంపూర్ మండలాల మీదుగా, మహారాష్ట్రలోని మాహోర్ వరకు నాలుగు వరుసల జాతీయ రహదారిని విస్తరించాలని కేంద్రం నిర్ణయించింది. మహారాష్ట్ర వైపు ట్రాఫిక్ ఎక్కువగా ఉన్నందున నాలుగు వరుసల రహదారికి కేంద్రం పచ్చ జెండా ఊపింది. ఆదిలాబాద్ జిల్లా వైపు ట్రాఫిక్ తక్కువగా ఉందని కారణంగా ఉపాసనాల నుంచి భోరజ్ వరకు రెండు వరుసలుగా కుదించారు. రోడ్డు నిర్మాణం కోసం రూ. 360 కోట్ల కేటాయించిన కేంద్రం గత ఏడాది మే నెలలో టెండర్లు నిర్వహించింది. మహారాష్ట్రకు చెందిన కాంట్రాక్టర్ రోడ్డు పనులను తొమ్మిది నెలల క్రితం ప్రారంభించారు.
- అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా రోడ్డు నిర్మాణం దశలో ఉండగానే, గుంతలు పడుతుండటంతో కోట్లాది ప్రజాధనం వృథా అవుతుందని వాహనదారులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

'పనుల జాతర' ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న అధికారులు

సాత్నాల: భోరజ్ మండల కేంద్రంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా కంపోస్ట్ పిట్, కామన్ సోప్ పిట్ పనులకు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి భూమిపూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో శోభన, పంచాయతీ కార్యదర్శి సతీష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ముళ్లపొదలు తొలగింపు

బోథ్: బోథ్ పట్టణంలోని 13వ వార్డు కాలనీలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యను స్థానిక సామాజిక సేవకుడు, సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేష్ పరిష్కరించారు. 13వ వార్డుకు సమీపంలో పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు విపరీతంగా పెరిగి, చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో శుక్రవారం జేసీబీని ఏర్పాటు చేసి, ముళ్ల పొదలను తొలగించారు. కార్యక్రమంలో కాలనీవాసులు నరసింహ దాస్, గంగన్న, ప్రశాంత్, సంతోష్, షేక్ అతీక్, సుశాంత్, షేక్ తోఫీక్, విష్ణు, మూర్తుజా పాల్గొన్నారు.

పొలంబాటతో రైతులకు సౌకర్యం


పొలంబాట ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

బోథ్: మండలంలోని కనుగుట్ట గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద రూ. 15 లక్షల వ్యయంతో పొలంబాట గ్రావెల్ రోడ్డు పనులను ఎంపీడీవో రమేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ప్రారంభించారు. రైతులకు తమ పొలాలకు వెళ్లేందుకు ఉన్న ఇబ్బందులను తొలగించడమే లక్ష్యంగా చేపట్టామన్నారు. రోడ్డు నిర్మాణం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

ఫ్లోర్ క్లీనర్ తాగి వృద్ధుడి మృతి

ఆదిలాబాద్‌రూరల్: మావల పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాంనగర్‌కు చెందిన రంగినేని వామన్ రావు (71) అనే వృద్ధుడు ఫ్లోర్ క్లీనర్ తాగి మృతి చెందినట్లు సీఐ కర్రె స్వామి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. వామన్‌రావుకు కంటిచూపు సమస్య ఉంది. ఆయనకు దాహం వేయడంతో గురువారం బాటిల్‌లో నీళ్ల అనుకొని ఇంట్లో ఉన్న ఫ్లోర్ క్లీనర్ తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన శుక్రవారం మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ఇద్దరు నిందితుల అరెస్టు

ఆదిలాబాద్‌రూరల్: ఈనెల 7న అక్రమంగా ఒక ఆవు, రెండు ఎడ్లను వాహనంలో తరలిస్తుండగా పట్టుకున్న కేసులో పరారీలో ఉన్న ఇద్దరిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఖైవాన్‌నగర్‌కు చెందిన షాకిల్, బొక్కల్ గూడకు చెందిన ఆటో డ్రైవర్ ఫజల్‌లు అక్రమంగా పశువులను తరలిస్తున్నారు. అప్పటి నుంచి నిందితులు పరారీలో ఉన్నారు. వారిని అరెస్టు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

నేవీకి యువకుడు ఎంపిక


ప్రణీత్‌ను సన్మానిస్తున్న ఉమేష్, యువకులు

బోథ్: బోథ్ మండల కేంద్రానికి చెందిన కొప్పుల రాములు, కవితల కుమారుడు ప్రణీత్ నేవీకి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆయనను సామాజిక సేవకుడు చట్ల ఉమేష్, యువకులు సత్కరించారు. యువత తమ భవిష్యత్ కోసం లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో పూండ్రు రాకేశ్‌రెడ్డి, గొర్ల కమల్ యాదవ్, మంచికుంట సతీష్, ముత్యం శ్రీకాంత్, కిషోర్ పాల్గొన్నారు